ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 327 | పేజీలు: 6 | వెల: రూ.3/- | శనివారం 7 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో
# కీలక పరిణామాలు

బిహార్‌లో తొలి బీజేపీ సర్కార్

సీఎం, డిప్యూటీ సీఎం పదవులు ఎవరిని వరించొచ్చు?

రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా నీతీశ్ నామినేషన్



2

## ప్రపంచంతో పోటీ పడాలి: మోదీ

వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలి

భారత వ్యవసాయ ఉత్పత్తులకు ప్రపంచ గుర్తింపు రావాలన్న ప్రధాని మోదీ



2


## ఏపీలో 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై


కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం

సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు

16 ఏళ్ల వారి విషయంపైనా ఆలోచిస్తున్నామని వెల్లడి



2



## మూడు వారాల్లో క్యాతన్‌పల్లిఎన్నిక
### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మూడు వారాల్లో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాతనపల్లి మున్సిపాలిటీ వివాదంపై శుక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు పై విధంగా ఆదేశించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో పలు రాజకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అర్ధంతరంగా నిలిచిపోయింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనకు కోర్టు రిమాండ్ విధించింది. బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించగా.. ఇటీవల బెయిల్ మంజూరు అయింది. అనంతరం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. ఆ తర్వాత కేతనపల్లిలోని తన నివాసంలో బాల్క సుమన్ విలేకర్లతో మాట్లాడుతూ.. స్థానిక ఎంపీ వంశీ కృష్ణ, ఎమ్మెల్యే వివేక్‌పై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. తనను జైల్లో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారంటూ పోలీసులపై ఆయన మండిపడ్డారు. ఫిబ్రవరి 11వ తేదీన తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు పోలింగ్ నిర్వహించారు. ఫిబ్రవరి 14వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. అనంతరం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు మేయర్లు, డిప్యూటీ మేయర్లు, చైర్మన్లు, వైస్ చైర్మన్ పదవుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్త

..మిగతా 2లో

## భవిష్యత్తులో మాదిగల
# హక్కులకు చట్టబద్ధత

సీఎం రేవంత్ రెడ్డి

మిత్రధర్మానికి కట్టుబడి

మాదిగల వెంట నిలబడ్డా

గత ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలను ఇచ్చిందంటూ ధ్వజం

మాదిగలు కూడా ఐఏఎస్, ఐపీఎస్, ఎంపీ, ఎమ్మెల్యేలు అవ్వాలని ఆశాభావం






**హైదరాబాద్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

మాదిగల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.మద్దతిస్తూ అండగా నిలిస్తే మరింత ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన మాదిగ ఉద్యోగుల సమన్వయ కమిటీ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అధికార దుర్వినియోగానికో మూటలు సంపాదించుకోవడానికో రాజకీయాల్లోకి రాలేదని చెప్పుకొచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడున్నది మీరంతా కోరుకున్న ప్రభుత్వమని తెలిపారు. ఇది మీరంతా కష్టపడి తెచ్చుకున్న ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో మీరంతా తమకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. మార్పు కోసమే ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని వివరించారు. తమది పేదల పక్షపాత ప్రభుత్వమని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. గత పాలకులు ఎన్నో అక్రమాలు చేశారని సీఎం రేవంత్ విమర్శించారు. గత ఎన్నికల్లో తాము మాటలు, మూటలతో గెలవలేదని కుండబద్దలు కొట్టారు. కేవలం ప్రజల మద్దతుతోనే తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. తమ వద్ద ఎలాంటి అక్రమ సంపాదన లేదన్నారు. వర్గీకరణ కోసం మాదిగ జాతి ఎంతో పోరాడిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ఈ పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్ల నుంచీ వర్గీకరణ సమస్య ఉందన్నారు. మీ న్యాయమైన హక్కు కోసం మొదటి నుంచీ మద్దతుగా ఉన్నానని

..మిగతా 2లో

# మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం

### మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ
### అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదన్న ముఖ్యమంత్రి



**హైదరాబాద్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయనని, అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయ ఉపన్యాసాలకు తావులేదని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ ఎకో పార్కును ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మూసీ చుట్టూ వ్యాపారాలు, నైట్ టూరిజం అభివృద్ధి చేస్తామని అన్నారు. తాను ముఖ్యమంత్రి అయ్యాక రేషన్ కార్డులు ఇచ్చామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే సన్న బియ్యం ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వెల్లడించారు. ఫామ్ హౌస్‌లో పడుకునే వారికి పేదవారి కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. మన ప్రాంతాన్ని మనం అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. అందర్నీ కలుపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి అన్నారు.



## నక్సలిజం నిర్మూలనలో
# సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర

మార్చి చివరికల్లా నక్సలిజం నుంచి విముక్తి

నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర: అమిత్ షా

రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలనుకున్న వారిని భద్రతాదళాలు ఓడించాయన్న షా

2

## సుఖోయ్-30 ఎంకేఐ ఫైటర్ జెట్ కూలి
# ఇద్దరు పైలట్లు మృతి

అసోంలోని కర్బి అంగ్లాంగ్‌లో కూలిన సుఖోయ్ 30 ఎంకేఐ ఫైటర్ జెట్

జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి దాదాపు 60 కి.మీ. దూరంలో ఘటన

2

## 99 రోజుల ప్రజాపాలనపై
# మండిపడ్డ హరీష్ రావు

గతంలో ఇచ్చిన దరఖాస్తులకే దిక్కులేదు

2

# నక్సలిజం నిర్మూలనలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర

**న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రభాత ఉదయం)**



దేశంలో నక్సలిజాన్ని తుదముట్టించాలని మోదీ సర్కార్ తీసుకున్న సంకల్పాన్ని పూర్తిచేయటంలో సీఐఎస్ఎఫ్ కీలకభూమిక పోషించినట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ లేదా తెలంగాణలో నక్సలిజాన్ని నిర్మూలించడంలో సీఐఎస్ఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. ఒడిశా కటక్‌జిల్లాలోని ముండలిలో జరిగిన సీఐఎస్ఎఫ్ 57వ వార్షికోత్సవంలో పాల్గొన్న అమిత్ షా తిరుపతి నుంచి పశుపతి వరకు రెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని కలలు కనేవారి కలలను భద్రతా దళాలు కల్లలు చేశాయన్నారు.

**దేశ అభివృద్ధికి అంతర్గత భద్రత ఎంతో ముఖ్యం : షా**

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారాలంటే అంతర్గత భద్రత చాలా కీలకమని అమిత్ షా పేర్కొన్నారు. దేశంలోని కీలక ప్రాంతాల్లో సీఐఎస్ఎఫ్ దళాలు పటిష్ఠ భద్రతను కల్పిస్తూ ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నాయని చెప్పారు. దేశంలోని వివిధ జలాశయాలు, పరిశ్రమలు, విమానాశ్రయాలు, పార్లమెంట్ వంటి ముఖ్యమైన ప్రాంతాలకు రక్షణను అందిస్తున్నాయని చెప్పారు. అయితే, దేశంలో శాంతి వాతావరణం నెలకొన్నప్పుడే ఆర్థిక వృద్ధి సాకారమవుతుందని షా చెప్పుకొచ్చారు. అదేవిధంగా, దేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలంటే పరిశ్రమల అభివృద్ధి అవసరమని షా నొక్కి చెప్పారు. అయితే, ఆ బాధ్యతను సీఐఎస్ఎఫ్ సమర్థంగా నిర్వహిస్తోందని పేర్కొన్నారు.

**సీఐఎస్ఎఫ్ సేవలను ప్రశంసించిన అమిత్ షా**

ఇదిలా ఉండగా, సీఐఎస్ఎఫ్ స్థాపించి 56 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఆ దళాలు సాధించిన పురోగతిని అమిత్ షా ప్రశంసించారు. సీఐఎస్ఎఫ్ చిన్న స్థాయిలో ప్రారంభమై, ప్రస్తుతం పారిశ్రామిక భద్రత రంగంలో అగ్రస్థానానికి చేరుకుందని కొనియాడారు. దేశ చరిత్రలో ధైర్యం, త్యాగం, అంకితభావంతో ఈ దళం ప్రతి సవాల్‌ను సమర్థంగా ఎదుర్కొందని, దృఢ సంకల్పాన్ని ప్రదర్శించిందని పేర్కొన్నారు. సీఐఎస్ఎఫ్ లేకుండా దేశ పారిశ్రామిక అభివృద్ధి దార్శనికతను ఊహించలేమన్నారు. మరోవైపు, దేశంలోని అన్ని ఓడరేవుల భద్రతా బాధ్యతలను సీఐఎస్ఎఫ్‌కు అప్పగించాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో ప్రైవేట్ పరిశ్రమలకు కూడా హైబ్రిడ్ విధానంలో భద్రత అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం!**

అదేవిధంగా, 2047 నాటికి భారతదేశాన్ని పూర్తిగా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు అమిత్ షా. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రంగంలోనూ అగ్రస్థానాన్ని సాధించడం, అలాగే 2027 నాటికి దేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలపడం, అనే ఈ తీర్మానాలను ప్రధానమంత్రి ప్రజల ముందు ఉంచారని ఆయన ఎత్తి చూపారు

# బిహార్ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు

**న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

బిహార్‌లో తొలిసారి బీజేపీ సర్కార్ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. సుదీర్ఘకాలం సీఎంగా కొనసాగిన నీతీశ్‌కుమార్ రాజ్యసభకు వెళ్లనుండటంతో కమలం పార్టీకి మార్గం సుగమమైంది. అయితే బీజేపీ నుంచి ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరు చేపడ్తారనే విషయమై తీవ్రచర్చ మొదలైంది. సీఎం రేసులో బిహార్ ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ, కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశాలో మాదిరిగా అనూహ్యంగా కొత్తవారికి అవకాశం దక్కే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

బిహార్‌లో తమ ప్రభుత్వం ఏర్పడాలన్న బీజేపీ కల ఎట్టకేలకు సాకారం కానుంది. 4నెలల క్రితం జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 89స్థానాలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించటంతో సీఎంగా నీతీశ్‌కుమార్‌ను మార్చటం తథ్యమనే విశ్లేషణలు అప్పుడే మొదలయ్యాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా రెండోసారి జేడీయూ కంటే బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుపొందింది. ఈ నేపథ్యంలో గతేడాది జరిగిన ప్రమాణ స్వీకారోత్సవం పూర్తిగా కమలం పార్టీ కార్యక్రమంగానే సాగింది. కొత్త మంత్రివర్గంలో సింహభాగంతో పాటు కీలకమైన హోంశాఖను కాషాయదళం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులతో పాటు పలువురు ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన ఆర్జేడీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు తేజస్వీయాదవ్, బిహార్‌లో బీజేపీ మహారాష్ట్ర తరహా రాజకీయాలకు పాల్పడుతోందన్నారు. దళితులు, ఓబీసీలను వ్యతిరేకించే కమలం పార్టీ సామాజిక కోణంతో తన అజెండా అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు.

**బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చనే ఊహాగానాలు**

1990ల్లో బిహార్ రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్యానికి ముగింపు పలికిన మండల్ ఉద్యమంతోనే లాలూప్రసాద్ యాదవ్, నీతీష్ కుమార్ కీలక నేతలుగా ఎదిగారు. ఇప్పుడు బీజేపీ కూడా సామాజిక వ్యూహంతోనే బడుగు, బలహీన వర్గాలకే సీఎం పీఠం కట్టబెట్టవచ్చునే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. బిహార్ ఉపముఖ్యమంత్రి, హోంశాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సామ్రాట్ చౌదరి కోయెరీ- ఓబీసీ సామాజికవర్గానికి చెందినవారు. ఈ వర్గానికి ఇప్పటివరకు సీఎం అయ్యే అవకాశం రాలేదు. ఆయనను పెద్ద నాయకుడిని చేస్తామని ఎన్నికల ప్రచారంలో అమిత్ షా ప్రకటించారు. అయితే సామ్రాట్ చౌదరీ ఆర్జేడీ నుంచి వచ్చి పదేళ్లు కూడా కాకపోవడంతో బీజేపీ అధినాయకత్వం ఆయనపై ఎంతవరకు విశ్వాసం చూపుతుందన్నది ఆసక్తి రేపుతోంది.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ అయోధ్య ఉద్యమ సమయం నుంచి ఏబీవీపీలో, ఆరెస్సెస్‌లో చురుకైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన బిహార్‌లో అత్యధిక జనాభా కలిగిన యాదవ సామాజిక వర్గానికి చెందినవారు. నిత్యానందరాయ్‌కు అవకాశం ఇస్తే అగ్రవర్ణాలు, నీతీష్ కుమార్ వర్గానికి చెందిన కుర్మీలు, ఇతర అత్యంత వెనుకబడినవర్గాల నుంచి వ్యతిరేకత రావచ్చని బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి.

**అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక**

మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఒడిశా మాదిరిగా ఎవరూ ఊహించని నాయకుడు లేదా అగ్రవర్ణాలకు చెందిన నేతకు సీఎం పీఠం దక్కే అవకాశం ఉందని కొందరు బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. మండల్ ఉద్యమం తర్వాత సీఎం పీఠం అగ్రవర్ణాలకు దూరమనే అనుమానాలను యూపీ, రాజస్థాన్, మహారాష్ట్రల్లో చెరిపేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బిహార్‌లో కూడా అర్హత ఆధారంగానే సీఎం అభ్యర్థి ఎంపిక జరగొచ్చని బీజేపీ నేతలు అంటున్నారు.

**నీతీశ్ కుమారుడికి డిప్యూటీ సీఎం!**

మరోవైపు బీజేపీ ఆధిపత్యంతో జేడీయూలో తమ ఉనికి పట్ల ఆ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నేతల్లో ఆందోళన మొదలైంది. కుటుంబ రాజకీయాలను వ్యతిరేకించే నీతీశ్ కుమార్ తన కుమారుడు నిశాంత్‌ను 2రోజుల క్రితమే రాజకీయరంగ ప్రవేశం చేయించారు. ఆయనకు ఉపముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇకముందు పరిస్థితులు పాతరోజుల్లా ఉండకపోవచ్చని, నీతీష్ కుమారుడితో సహా తమ మంత్రులంతా పదవుల్లో కొనసాగాలంటే బీజేపీ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిందేనని జేడీయూకు చెందిన ఓ సీనియర్ నేత ఆవేదన వ్యక్తంచేశారు.

# భవిష్యత్తులో మాదిగల హక్కులకు చట్టబద్ధత

**మొదటి పేజీ తరువాయి...**

తెలిపారు. వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సైతం పంపామని వివరించారు. మిత్రుడి కోసం కొన ఊపిరి వరకు కర్ణుడు నిలబడ్డాడని చెప్పారు. కర్ణుడి మాదిరిగా మిత్రధర్మానికి కట్టుబడి మాదిగల వెంట నిలబడ్డామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. వర్గీకరణ అంశంలో మాదిగల వైపు న్యాయం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా మీవైపే నిలబడ్డామని ఆయన స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత.. వర్గీకరణ కోసం ప్రకటన చేసిన తొలి రాష్ట్రం తెలంగాణనేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లు ప్రభుత్వ ఉద్యోగులేనని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చామన్నారు. ప్రగతి ప్రణాళికలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఉద్యోగులకు సీఎం రేవంత్ హితవు పలికారు. తెలంగాణలో ఆర్థిక సమస్యలు ఉన్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం వద్ద పంచడానికి భూములు లేవన్నారు.ప్రభుత్వ ఆర్థిక వెసులుబాటు అంతంత మాత్రంగానే ఉందని తెలంగాణ సీఎం తెలిపారు. మాదిగలకు మెరుగైన విద్య అందించాలన్నదే తమ ఆలోచన అని పేర్కొన్నారు. ప్రక్షాళన చేసేందుకే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్నానని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు, గొర్రెలు, చేపలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇవన్నీ మనకు తెలియవా?.. వీళ్లు కొత్తగా ఇచ్చిందేంటి? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపడ్డారు. మనం బర్రెలు, గొర్రెలు కాచుకోవాలా?.. వాళ్ల పిల్లలు రాజ్యం ఏలుతారా? అంటూ ఆ పార్టీ నేతలను సీఎం రేవంత్ సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి, ఎంపి కడియం కావ్య, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో 13 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా బ్యాన్

**హైదరాబాద్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

ఏపీలో 13 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో మంత్రి నారా లోకేశ్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా సీఎం చంద్రబాబు అసెంబ్లీలో పిల్లలు సోషల్ మీడియా వినియోగించకుండా నిషేధం విధించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తమ రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు తాజాగా వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త చర్యను చేపడుతున్నట్లు తెలిపారు.

పిల్లలు సోషల్ మీడియా వినియోగంపై సీఎం చంద్రబాబు అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. 13 ఏళ్లలోపు వారు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం విధించనున్నట్లు వెల్లడించారు.

ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. 13 ఏళ్ల లోపు వారికి సంబంధించి సోషల్ మీడియా బ్యాన్ చేస్తే బాగుంటుందని ఆ వయసు లోపు వారికి సోషల్ మీడియా అందుబాటులో లేకుండా చేసే కార్యక్రమానికి 90 రోజుల్లో శ్రీకారం చుడతామని స్పష్టం చేశారు. 13-16 ఏళ్లలోపు వారికి సంబంధించి ఏం చేయాలన్నదానిపై అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సోషల్ మీడియా వల్ల మన పిల్లలు నష్టపోకూడదని. దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. టెక్నాలజీని వాడుకుంటే ఆయుధంగా పనిచేస్తుందని, బానిసైతే జీవితాలు నాశనమవుతాయని అన్నారు.

దావోస్‌లో వెల్లడించిన మంత్రి లోకేశ్: ఇటీవల దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక సదస్సులో పిల్లలు సోషల్ మీడియా వినియోగించడంపై మంత్రి నారా లోకేశ్ అభిప్రాయాన్ని వెల్లడించారు. అలానే కొద్ది రోజుల క్రితం సచివాలయంలో నిర్వహించిన మంత్రులు, కార్యదర్శుల సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ బాలబాలికలు సోషల్ మీడియా వినియోగించకుండా నియంత్రించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటించారు. సోషల్ మీడియా అడ్డం పెట్టుకుని అసభ్య దూషణలతో వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. గతంలో అసభ్య పదజాలంతో రెచ్చిపోయిన వారిని వదిలిపెట్టకుండా నియంత్రించగలిగామని గుర్తు చేస్తూ మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యమివ్వాలని, ఏపీని అత్యంత సురక్షిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## ప్రపంచంతో పోటీ పడాలి

**న్యూఢిల్లీ, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

వ్యవసాయ రంగాన్ని ఎగుమతుల ఆధారితంగా, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు వ్యవసాయ రంగం నిపుణులు, పారిశ్రామికవేత్తలు, రైతులు కలిపి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వైవిధ్యంతో కూడిన వాతావరణ పరిస్థితులను రైతులు తమకు అనుకూలంగా మార్చుకోవాలని సూచించారు. బడ్జెట్ తర్వాత నిర్వహించిన మూడో వెబినార్‌లో 'వ్యవహాయం, గ్రామీణ పరివర్తన' అనే అంశంపై మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

మన దేశ వ్యవసాయ ఉత్పత్తుల ప్రమాణాలను, నాణ్యతను, బ్రాండింగ్‌ను ప్రోత్సహించాలన్నారు. ఎగుమతులే లక్ష్యంగా సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని బలోపేతం చేయాలని ప్రధాని మోదీ అధికారులకు సూచించారు. పంటల వైవిధ్యీకరణపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వ్యవసాయ రంగంపై దృష్టి పెట్టేలా రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధాని తెలిపారు.

**ఆ పంటలపై స్పెషల్ ఫోకస్**

2026-27 బడ్జెట్‌లో జీడిపప్పు, కోకో, శ్రీగంధం లాంటి అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించనట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. వంట నూనెలు, పప్పు ధాన్యాలపై ఒక జాతీయ మిషన్, అలాగే ప్రకృతి వ్యవసాయంపై మరో జాతీయ మిషన్ ఏర్పాటు వంటివి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని ఆయన అన్నారు. "మనం అధిక విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులను పెంచినప్పుడే, మన దేశ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయిలో పోటీకి సిద్ధంగా మార్చగలం " అని మోదీ స్పష్టం చేశారు.

**సేంద్రియ వ్యవసాయంపై దృష్టి**

ప్రస్తుత ప్రపంచం ఆరోగ్యం పట్లల మరింత స్పృహతో ఉందని మోదీ అన్నారు. అందుకే సంపూర్ణ ఆరోగ్యం కోసం సేంద్రియ ఆహారంపై ప్రజలు మొగ్గుచూపుతున్నారని పేర్కొన్నారు.

## మూడు వారాల్లో క్యాతన్‌పల్లిఎన్నిక

**మొదటి పేజీ తరువాయి...**

వాతావరణం నెలకొంది. అలాగే క్యాతనపల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వేళ.. ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఆగిపోయింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పై విధంగా ఆదేశాలు జారీ చేసింది.

## ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి

**మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 6(ప్రభాత ఉదయం)**



గద్వాల జిల్లా కేంద్రంలోని పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా 2వ వార్డులో ఫాతిమ మసీద్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దివ్య రంజిత్ కుమార్ అధర్వంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరయ్యారు. నమాజ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఫ్తార్ కేవలం ఉపవాస విరమణ మాత్రమే కాదని స్నేహం ఐక్యత సోదర భవానికి చిహ్నమాని సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. మైనార్టీ సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యూసుఫ్ వార్డ్ ప్రజలు మైనార్టీ మత పెద్దలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలనపై మండిపడ్డ హరీష్ రావు


**హైదరాబాద్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**


గతంలో రెండుసార్లు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజల నుంచి తీసుకున్న లక్షలాది దరఖాస్తులు పరిష్కారం కాక ఇంకా చెత్తబుట్టల్లోనే మగ్గుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దరఖాస్తులకు దిక్కు లేదు కానీ, మళ్లీ ఇప్పుడు పది వారాల పాటు పది రకాల నాటకాలతో ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధం కావడం సిగ్గు చేటని అన్నారు. రెండున్నరేండ్లలో అసలు ఏం చేసారని ప్రచారం నిర్వహిస్తున్నారు. రేవంత్ రెడ్డి గ్రామ సభలు, వార్డు సభలు నిర్వహించి మీ పైఫల్యాలు ప్రచారం చెప్పుకుంటారా అని ప్రశ్నిం చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్షన్ ప్లాన్ పేరిట పాలనా వైఫల్యం నుంచి దృష్టి మరల్చేందుకు డైవర్షన్ ప్లాన్ డ్రామాకు తెర తీశారని ధ్వజమెత్తారు. ప్రచార కోసమేనని, ప్రజలకు ఒరిగేదేమి లేదని అన్నారు. 800 రోజుల పాలనలో చేసిందేం లేక, 99 రోజు ప్రణాళిక పేరిట రేవంత్ రెడ్డి మరో డ్రామాకు తెరతీసిందని ఆరోపించారు.

## సుఖోయ్-30 ఎంకేఐ ఫైటర్ జెట్ కూలి

# ఇద్దరు పైలట్లు మృతి

**న్యూఢిల్లీ, మార్చి 6 (విశాల తెలంగాణ):**







అసోంలో సుఖోయ్-30 ఫైటర్‌జెట్ కూలిన ఘటనలో ఇద్దరు పైలట్లు మృతిచెందారు. ఈ మేరకు భారత వైమానిక దళం ఎక్స్‌లో పోస్టు చేసింది. స్క్వాడ్రన్ లీడర్ అనూజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపింది. కర్బీ ఆంగ్లాంగ్ జిల్లాలో నిన్న రాత్రి సుఖోయ్-30 యుద్ధవిమానం కూలిపోయింది. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే రాడార్ నుంచి యుద్ధవిమానం అకస్మాత్తుగా అదృశ్యమైంది. తెల్లవారుజామున యుద్ధవిమాన శకలాలను గుర్తించామని ×ూఖీ అధికార ప్రతినిధి తెలిపారు. ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. కాగా, ఈ విమానం జోర్హాట్ నుంచి బయల్దేరినట్లు, రాత్రి 7.42 గంటల సమయంలో చివరి కాంటాక్ట్ నమోదైనట్లు సమాచారం.

**విమాన ప్రమాదంపై సంతాపం వ్యక్తం చేసిన పలువురు నేతలు**


ఇదిలా ఉండగా, సుఖోయ్ యుద్ధ విమానం కూలిపోయి ఇద్దరు పైలట్లు మృతిచెందిన నేపథ్యంలో పలువురు ప్రముఖులు స్పందించారు. ఫైటర్ జెట్ ప్రమాదంలో ఇద్దరు భారత వైమానిక దళ పైలట్లు మృతిచెందడం పట్ల అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ బాధాకరమైన సమయంలో దేశం మొత్తం మృతుల కుటుంబాలకు అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఈ నెల 8,9 తేదీలలో రాజేంద్రనగర్‌లో మెగా మహిళా రైతు మేళా

## రెండు రోజుల పాటు పాల్గొననున్న 8వేల మంది మహిళా రైతులు, వారి కుటుంబ సభ్యులు



మెగా మహిళా రైతు మేళా గురించి వివరిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



మెగా మహిళా రైతు మేళా బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య. చిత్రంలో కమ్యూనిటీ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి, సర్ఫ్ అధికారి రజిత

**రాజేంద్రనగర్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

రైతు కుటుంబాలు బాగుపడాలంటే మహిళలకు వ్యవసాయం పట్ల లోతైన అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 8, 9 దేదీలలో రాజేంద్రనగర్ లోని వ్యవసాయ వర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మెగా మహిళా రైతు మేళా ను నిర్వహిస్తున్నామని వర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. దేశంలో 58 శాతం వ్యవసాయ పనులు మహిళలే చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం నివేధిక ఇచ్చిన నేపథ్యంలో ఈ మేళా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**మొదటి సారి మహిళా రైతులకు :**

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పడి 60 సం వత్సరాలు కావస్తుండగా, మొదటి సారి మహిళా రైతులకు మేళా నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, కమ్యూనిటీ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి. సెర్ఫ్ అధికారిణీ రజిత లతో కలసి వివరాలను వెల్లడించారు. భయం కనిపించని మహిళా శక్తి ని ప్రోత్సహిస్తే బాగుంటుందని బావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మహిళా వ్యవసాయ రైతుల ద్వారా వారి కుటుంబాలు బాగుపడతాయన్నారు. మెగా మహిళా రైతు మేళా లో మె దటి రోజైన ఈ నెల 8వ తేదీన నాలుగు వేల మంది మహిళా రైతులు, 9వ తేదీన నాలుగు వేల మంది మహిళా రైతులు ఈ మెగా మహిళా రైతు మేళా లో పాల్గొంటారన్నారు. ఈ మెగా రైతు మేళా ను మ ఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, సీతక్క, శ్రీధర్ బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పాల్గొంటారన్నారు.

**కీలక సమస్యలపై అవగాహన :**

పలు కీలక సమస్యలపై మహిళా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కిసాన్ మేళా లు అంటే శాస్త్రవేత్తలు, ప్రసంగాలు, ఆదర్శ రైతుల అభిప్రాయాలు ఉ ంటాయని, ఈ మెగా మహిళా రైతు మేళాలో గ్రామీణ మహిళా రైతులు ఏ విదంగా అర్థం చేసుకుంటారు.. అనే విషయంపై ఆలోచించి ఆట పాట కార్యక్రమాల ద్వారా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వాడుతుండటం వల్ల అవి విషపూరితమై మనిషి ప్రాణానికి నష్టం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. అధిక రసాయనాల వాడకం వల్ల నేల ఆరోగ్యం, నీరు కాలుష్యం అవుతున్నాయని, ఇది చాలా ప్రమాదకరమైన విషయమన్నారు.

**ప్రమాదకర రసాయనాలు అధికంగా వాడటం వల్ల అనారోగ్య సమస్యలు :**

కాలుష్యమైన పంటల నుంచి వచ్చే కూరగాయలను, అహర వస్తువులను తినడం వల్ల మానవుని ఆరోగ్యాలు ప్రమాదభారిన పడుతున్నాయన్నారు. ఫలితం గా క్యాన్సర్, లివర్ సమస్యలు వసు బిన్నాయన్నారు. కాలుష్యమైన ఆహారం, కాలుష్యమైన నీరు మానవ మనుగడకు ప్రమాదకరం అన్నారు. పరిశ్రమల నుంచి కాలుష్యం వస్తున్నప్పటికి అది ప్రత్యేక అంశమని గుర్తు చేశారు. అందుకే పంటల దిగుబడి పెరగాలి.. నేల ఆరోగ్యం బాగుండాలి అనే ఉద్దేశ్యంతో మెగా మహిళా రైతు మేళాలో విశ్వవిద్యాలయ విద్యార్థులలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నారని, వారి చేత ఆట పాట కార్యక్రమాలు నిర్వహించి అధిక రసాయనాలు వాడవద్దని అవగాహన కల్పించడం జరుగుందన్నారు. రోజుకు నాలుగు ఆట పాట కార్యక్రమాలుంటాయన్నారు. అభ్యుధయ రైతులతో మ ఖాముఖి కార్యక్రమాలు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు, విద్యార్థులచే ఆట పాట కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. నేల ఆరోగ్యం, భూసారాన్ని ఎలా కాపాడుకోవాలి.. కార్మికుల సమస్య పరిష్కరించుకోవడానికి సాంకేతికతను ఎలా ఉపయోగించుకోవాలి అనే అంశాలను మహిళా రైతులకు తెలియజేస్తా మన్నారు. పంటల మార్పిడి కూడా చాలా అవసరం అని సూచించడం జరుగుతుం దన్నారు. నేడు దేశంలో 54శాతం వరి వేస్తున్నారని, దీని వల్ల నేల ఆరోగ్యం పాడవుతుందన్నారు. వంట మార్పిడి పద్ధతులు, మానవ రహిత వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు తెలియజేస్తామన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో బాగంగా మహిళా రైతులకు అవగాహన కల్పించడానికి చేస్తున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటున్నారన్నారు. వ్యవసాయ రంగంలో అధిక రసాయనాలను వాడటం వల్ల మానవ మనుగడకే ప్రమాదమని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతుందని, సంతానోత్పత్తి శాతం తగ్గి పోతుందని. అందుకే మహిళలను చైతన్యం చేసి వ్యవసాయ రంగంలో అనేక నూతన మార్పులకు శ్రీకారం చుట్టడానికి ఈ మెగా మహిళా రైతు మేళా ఉప యోగపడుతుందని ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు.

# నిరంతరం కార్మికులకు అండగా ఉండి పోరాడిన నాయకుడు బాలగోపాల్ రెడ్డి

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు.. ఘనంగా కార్మిక నాయకుడు బాలగోపాల్ రెడ్డి 4వ వర్ధంతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 6(ప్రభాత ఉదయం)**



కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడిన నాయకుడు బాల గోపాల్ రెడ్డి అని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. శుక్రవారం స్వర్గీయ కార్మిక నాయకుడు బాలగోపాల్ రెడ్డి 4వ వర్ధంతి ని స్థానిక నల్లకుంట లారీ హమాలీ యూనియన్ (ఏఐటీయూసీ) అడ్డ లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షుడు బి ఆంజనేయులు కార్మికులందరితో కలిసి ఆయన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బాలగోపాల్ రెడ్డి చేసిన కృషిని కొనియాడుతూ 40 ఏళ్లుగా గద్వాల జిల్లా నడిగడ్డలో కార్మికులకు సంఘాలు పెట్టి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించారని కొనియాడారు. బాలగోపాల్ రెడ్డి ఎన్నడు డబ్బు కోసం పాకులాడకుండ నిస్వార్ధంగా కార్మిక కర్షక ప్రయోజనాలతో పాటు గద్వాల అభివృద్ధి కొరకు అనేక ఉద్యమాలలో ముందుండి పోరాటం సాగించారని పేర్కొన్నారు. ఇలాంటి బాలగోపాల్ రెడ్డి మరణం గద్వాల జిల్లాకు తీరని లోటని ఆయన మరణించి నాలుగేళ్లయిన ఇంకా ఆయన జ్ఞాపకాలు మన మధ్యనే ఉన్నాయని తెలిపారు ఇలాంటి వ్యక్తికి మనం ఘనమైన నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఆయన కలలుగన్న పోరాటం చేసిన విధానాలకు అనుగుణంగా మనమందరం పాట పడినప్పుడే ఆయనకు మనం ఘనమైన నివాళు లర్పించినట్లుగా ఉంటుందని కార్మికులందరూ ఇలాంటి నిస్వార్ధ నాయకుడిని మరవరాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లారీ అమాలి యూనియన్ నాయకులు నారాయణ వెంకటేష్ రంగన్న కాంగ్రెస్ నాయకుడు టి డి రాజు, ఎల్ఐసి సత్యరాజు,హమాలీలు పాండు రాజు నరసింహులు వెంకట రాములు బాలగోపాల్ రెడ్డి మనుమడు అశ్విత్ తదితరులు పాల్గొన్నారు

# రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి,మార్చి 6 (ప్రభాత ఉదయం)**



వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న డాక్టర్ సత్యం శ్రీరంగం

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. పార్టీ అధిష్టానం రాజ్యసభకు అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు వారధిగా ఉండి, ప్రతి కార్యకర్త సమస్యలను తెలుసుకుంటు సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీని బలోపేతం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రముఖ పాత్ర పోషించి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసి సీఎం రేవంత్ రెడ్డికి వెన్నంటే ఉండి, అహర్నిశలు కష్టపడ్డా సరైన వ్యక్తికి గుర్తింపు వచ్చిందని హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వ సలహాదారుగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా ఎన్నిక కావడం అభినందనీయం అన్నారు.

# డీఆర్ఆర్ ధాన్ -75ను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ఆర్ఎస్ అగ్రిటెక్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఐఐఆర్ఆర్



ఆర్ ఎస్ అగ్రిటెక్ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న ఐ ఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం తదితరులు



ఆర్ ఎస్ అగ్రిటెక్ ప్రతినిధులతో ఐ ఐ ఆర్ ఆర్ శాస్త్రవేత్తలు



డీ ఆర్ ఆర్ దాన్ 75 బ్రీడర్ డాక్టర్ అబ్దుల్ ఫియాజ్ కు సన్మానం చేస్తున్న ఆర్ ఎస్ అగ్రిటెక్ ప్రతినిధులు

**రాజేంద్రనగర్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

ఒక ఎకరం పొలంలో 125 రోజులలో 40 క్వింటాళ్ల వరి పండే డీఆర్ఆర్ ధాన్ - 75 ను అభివృద్ధి చేసి మార్కెట్ లో రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్), కరీంనగర్ హుజురాబాద్ కు చెందిన ఆర్ ఎస్ అగ్రిటెక్ సంస్థ యాజమాన్యంతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఐదు సం వత్సరాల పాటు ఈ అవగాహన ఒప్పందం అమలు లో ఉంటుంది. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం మాట్లాడుతూ, అధిక దిగుబడులు ఇస్తు, ఖరీఫ్, రబీ లో పండే డీఆర్ఆర్ ధాన్ - 75 రైతులకు ఎంతో లాభదాయకంగా ఉందన్నారు. ఇది ఎండాకు తెగులు, అగ్గి తెగులును తట్టుకునే అధిక వర్షాలు పడప్పుడు కూడా కాండం బలంగా ఉండటంతో నిలబడగలుగుతుందన్నారు. దేశంలోని 9 రాష్ట్రాలలో డీఆర్ఆర్ ధాన్ - 75 ను పండిస్తున్నారని గుర్తు చేశారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే వరి పండించే రైతులు 44 లక్షల ఎకరాలలో వరి ని పండిను న్నారన్నారు. గత సంవత్సరం లో 100 టన్నులు విత్తనాలను సరఫరా చేసి కేవలం 10వేల ఎకరాలలో మాత్రమే రైతులు డీఆర్ఆర్ ధాన్ - 75ను పండించుకోగలిగారన్నారు. ఎక్కువ ఏరియా లో ఈ రకాన్ని పండించుకోవాలంటే ఎక్కువ మంది రైతులకు డీఆర్ఆర్ ధాన్ - 75 చేరాలని, అందుకు ఆర్ ఎస్ అగ్రిటెక్ ఇక మీదట పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఆర్ ధాన్ 75 బ్రీడర్ డాక్టర్ అబ్దుల్ ఫియాజ్, డాక్టర్ జ్యోతి బద్రి, డాక్టర్ కన్నన్, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ చిన్న బాబు నాయక్. డాక్టర్ యేసుదాసు, ఆర్ ఎస్ అగ్రిటెక్ మేనేజింగ్ డైరెక్టర్ సిరికొండ లింగారావు, ఎడ్ల విజయ్ కుమార్, పుర్ణచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యధాత్రీ నీకు వందనం

"అమ్మ" పదం విద్యలో మొదటి అక్షరం జీవితంలో ప్రేమకు తొలి గవాక్షరం "సృష్టికి" దానమిచ్చే అమ్మ స్త్రీ యే! లేత కంకికి పాలవృష్టిని ధారపోస్తుంది అవనిలో స్త్రీయే సుమా! అమ్మ ఆగ్రహిస్తే గర్జించే గన్ను ప్రేమిస్తే చప్పున చమర్చే కన్ను! గోరుముద్దలతో మారాం చేస్తే లాలిపాటపై - జోలపాటపై నిదురపుచ్చుతావు! తల్లీ! నీకు నమస్సుమాంజలులు!

గ్రీష్మరుతువులో నాకంట కన్నీరొలికితే వసంత రుతువై మల్లెల వాన కురిపిస్తావు సమర శంఖమై పూరించి నే వెళితే విజయ శంఖమై వెన్నంటి ఉంటావు! ఆదమరచి వయనిస్తూ ఉంటే స్పీడ్ బ్రేకర్ వై ప్రాణాలు నిలుపుతావు! పాఠాలు నేర్పడంలో అక్షరాలకు ఆది దేవతవై అపర సరస్వతిగా మారుతావు ప్రణాళికలతో సతమత మౌతుంటే నిర్మలా సీతారామన్గా మారుతావు! దివ్య ధాత్రీ నీకు వందనం!!

"తన్నోడి సన్నోడెనా సన్నాడి తన్నోడెనా" అన్నప్రశ్నతో కౌరవ సభనే కలవరపరచింది మాతృమూర్తికాదా! పురుషుడికి బలం బలహీనత స్త్రీయే సుమా! గృహిణుల కారణంగానే లోకంలో ధర్మం వర్ధిల్లు తుందనేది సత్యం కాదా! వడ్డించేంత వరకు అన్నం ముట్టుకోను పంచభక్ష్యాలతో అమ్మేతరలివస్తుంది కనుక! అమ్మ భుక్తినిస్తుంది - నాన్న ముక్తినిస్తాడు!! అందుకే! అంజలి ఘటిస్తున్నాను తల్లీ అందుకో.



**ముక్తవరం శ్రీనివాస రావు,**
**విశ్రాంత డైరెక్టర్,**
**అనువాద శాస్త్రం.**

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాని సద్వినియోగం చేసుకోవాలి

## వామన్ పల్లె గ్రామ సర్పంచ్ పర్నికాకృపాకర్‌రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 6(ప్రభాత ఉదయం)**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించాలనే ఉ ద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వామన్ పల్లె గ్రామ సర్పంచ్ పర్నికాకృపాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వామన్ పల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్య దర్శి క్రిష్ణవేణితో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్య దర్శి గ్రామ పాలకులకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూగ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా ఈ నెల 6 నుంచి మే 31వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రకటించింద అని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ నుంచి జిల్లా స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, ప్రజారోగ్యం, రోడ్డు భవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితరలు అంశాలపై ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.తొలివారంలో మార్చి 30 నుంచి ఏప్రిల్ 4 - గ్రామీణాభివృద్ధి,, రెండోవారంలో ఏప్రిల్ 6-11 - ఆరోగ్యరంగం, మూడోవారంలో ఏప్రిల్ 13-18 - అరైవ్ అలైవ్, నాలుగో వారంలో ఏప్రిల్ 20-25 - సంక్షేమం, ఐదో వారంలో ఏప్రిల్ 27 నుంచి మే 2 - పిల్లల భద్రత, డ్రగ్స్ అడ్డుకట్ట, ఆరో వారం: మే 4-9 - రైతు సంక్షేమం, ఏడో వారం: మే 11-16 - విద్య, ఎనిమిదో వారం మే 18-23 - యువత, క్రీడలు, తొమ్మిదో వారం- మే 25-30 - మహిళా సంక్షేమం, పదోవారం జూన్ 1-6 - జూన్ 1-6 - పర్యావరణం తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలు నిర్వహించి ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందని, పది వారాలపాటు వారానికో ప్రత్యేక విభాగం, శాఖ కార్యక్రమాలపై వారోత్సవాలను ప్రభుత్వం చేపట్టనున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఉ పసర్పంచ్ శిరీష రాజు, వార్డుమెంబర్లు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు మైలార్ దేవుపల్లి, శంషాబాద్‌లలో విద్యుత్ సరఫరాల అంతరాయం

**రాజేంద్రనగర్/శంషాబాద్, మార్చి 6(ప్రభాత ఉదయం)**



మైలార్ దేవుపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం ఉ ంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని మైలార్ దేవుపల్లి, బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలలో మైలార్దేవ్ పల్లి, ప్రగతి కాలనీ, మొగల్ కాలనీ, బృందావన్, టాటా నగర్ లలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**శంషాబాద్ లో...**

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. సెక్షన్ పరిధిలోని శంషాబాద్, ధర్మ సాయి సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు శంషాబాద్, మధురానగర్, సిద్ధాంతి, హుడా కాలనీ, ఆర్.బి నగర్, రాళ్లగూడ, ఓ యం జై భవాని, ఎయిర్పోర్ట్ కాలనీ, ఫోర్డ్ గ్రాండ్, కోత్వాల్ గూడ, రాయల్ విల్లాస్, సాయి విహార్, తొండుపల్లి, ఓల్డ్ పోలీస్ స్టేషన్, కాపు గడ్డ మెహిదీ గార్డెన్, రైల్వే స్టేషన్, ఓకే టౌన్షిప్, వైలంకిని నగర్, వివేకానంద నగర్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06(ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి,ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యుల కొరతను తీర్చాలని, అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి కొరత ఉండకుండా చూడాలని సూచించారు. ఉపయోగంలో లేని




మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వైద్య పరికరాలను తొలగించి, అవసరమైన పరికరాలకు తగిన సిబ్బందిని నియమించి వాటిని సమర్థంగా వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు. పాఠశాలలవాహనాలు ఫిట్ నెస్ లేకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. జిపిఆర్ఎస్ ద్వారా పాఠశాల వాహనాలు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. స్లమ్ ఏరియాల్లో నివసిస్తున్న ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, ఉందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి, ఎక్కడైనా నిధులు మంజూరు సమస్య ఉంటే నివేదికలు పంపాలని తెలిపారు. ప్రతి హస్టల్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించి తనిఖీలు చేయాలని, విద్యార్థులతో కలిసి భోజనాలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని తెలిపారు. మార్చి నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, గ్రౌండ్ కాని ఇండ్లు లబ్ధిదారుల నుండి అంగీకారాన్ని తీసుకుని రద్దు చేయాలని తెలిపారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి సమాచారం వారి సెల్‌ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల లోని ప్రతీ అంశాన్ని క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ.... మలేరియా, డెంగ్యూ వ్యాధులకు గురి కాకుండా ప్రతీ జీపీ లో ఇండోర్ రెసిడ్యుల్ స్ప్రే నిర్వహిస్తున్న మన్నారు. మెడికల్ క్యాంపు లను ప్రారంభించామని..16 పీహెచ్ సి లలో హెల్త్ క్యాంపు లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమాలను తూ. చ తప్పకుండ క్షేత్ర స్థాయి లో వివిధ శాఖలని సమన్వయము చేసుకుంటూ విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06(ప్రభాత ఉదయం)**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్ ను సందర్శించి.. కూరగాయలు తాజా గా ఉన్నాయా లేదా అని అలాగే...వంట సరుకుల నాణ్యత ను , గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ. ఉదయం అల్పాహారం ఏం పెట్టారు? ఎలా ఉంది? అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ గీత, తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ ను అందచేసిన అడ్వకేట్ కె ఎల్ ఎన్ స్వామి

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేసిన అడ్వకేట్ కేఎల్ఎన్ స్వామి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06(ప్రభాత ఉదయం)**

జనగామ పట్టణం, ధర్మకంచ లోని జెడ్పి హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉచితంగా పరీక్ష ప్యాడ్స్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడ్వకేట్ కేఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యార్థులునేను కూడా ప్రభుత్వ పాఠశాలలనే చదువుకొని పేదరికం నుంచే ఇక్కడ దాకా వచ్చాను కష్టపడి నేను కూడా ఈ స్థాయికి రావడం జరిగిందని, ఒక అడ్వకేట్ సమాజ సేవకునిగా సంతత హరిత అనే ప్రోగ్రాం తో చెట్లు నాటించడం జనగామ పట్టణ లో ఎన్నో కార్యక్రమాలు చేశామని చెప్పారు. కాబట్టి విద్యా విషయంలో నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలలో అందుతుందని అదేవిధంగా మీరు ఉపాధ్యాయులు చెప్పినట్టుగా మీరు పాఠాలు శ్రద్ధగా విని, ఈ సమాజానికి మన జిల్లాకి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా మీరు ఫస్ట్ సెకండ్ ర్యాంక్ తెచ్చుకున్న వాళ్లకి స్కాలర్షిప్ కావచ్చు అదేవిధంగా చిరు సత్కారంతోపాటు బహుమతులు కూడా అందిస్తానని మీ పాఠశాలకు మీకు భవిష్యత్తులో తగు సహాయ సహకారాలు అందిస్తానని అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు తన వంతుగా ఎప్పటికీ చేదోడువాదోడుగా ఉంటానన్నారు. ప్రతి రోజు అన్నం వండడానికి ఇబ్బంది అవుతుంది అని అమ్మ ఫౌండేషన్ వారు అడగడంతో జనగామ అమ్మ క్యాంటీన్ కి త్వరలో ఒక రేకుల షెడ్డు నిర్మాణం కు సహాయ సహకారాలు అందిస్తున్నారు. అమ్మ ఫౌండేషన్ టీం తరఫున కె.ఎల్.ఎన్ స్వామి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్, జడ్పీ స్కూల్ ధర్మకంచ ప్రిన్సిపాల్ కనకయ్య, ఉపాధ్యాయులు నరేందర్ గౌడ్, ఆంజనేయులు, అమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు కోయాడ రవి, పండుగ నరేష్, బింగి నరసింహులు, మద్దెల కార్తీక్, తుంగ సతీష్, గుగులోతు ప్రభాకర్, ఎండి అప్రోచ్, పల్లె హరీష్, లక్కన్ సింగ్, నవీన్, మణి, తదితరులు పాల్గొన్నారు




# పలు కాలనీలో "ఫ్రైడే డ్రై డే" కార్యక్రమం

## ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించాలి..

## దోమల నివారణపై కమిషనర్ చాముండేశ్వరి అవగాహన..

**కూకట్‌పల్లి, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

శేరిలింగం పల్లి నియోజకవర్గం వెంకటేశ్వర నగర్, ప్రగతి నగర్, ఆల్విన్ కాలనీ పలు పరిధిలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు శుక్రవారం ఎంటమాలజీ టీం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే అనగా ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించి మరియు టెర్రస్ పైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ఎంటమాలజీ ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ మాట్లాడుతూ నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమలను లార్వాదశలోనే నివారించి దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను అరికట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా సూచనలు కల్పించారు. ఈ కార్యక్రమంలోకాలనీ ప్రెసిడెంట్ సెక్రటరీ కాలనీ సిబ్బంది ఎస్ హెచ్ జి సిబ్బంది, కాలనీ ప్రెసిడెంట్ విష్ణు, జనరల్ సెక్రెటరీ రఘు గౌడ్, క్యాషియర్ ఎస్ శంకర్రావు, చీఫ్ అండ్ వైజర్ శ్రీరాములు వెంకటేష్. వైస్ ప్రెసిడెంట్ వాణి. అనిత. కమిటీ మెంబర్స్, కాలనీవాసులు పాల్గొన్నారు.



# నాగార్జున కాలనీలో డ్రైనేజీ సమస్యలపై మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ పర్యటన

## రోడ్డు పనుల్లో పగిలిన పైపులు...

## ఇళ్లలోకి పొంగిపొర్లుతున్న మురుగు నీరు

**కూకట్‌పల్లి,మార్చి 6 (ప్రభాత ఉదయం)**

మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ నాగార్జున కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలపై స్థానికులతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శుక్రవారం పర్యటించారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలనీలో కొత్తగా వేసిన రోడ్డు పనుల నిర్మాణ పనుల్లో గుత్తేదారు భూగర్భ డ్రైనేజీ పైపులు పగిలి పోవడంతో ఆ ప్రాంతంలోని స్థానిక నివాసితుల ఇళ్ళలో మురుగు నీరు చేరడంతో ఇళ్ల ముందరికి పొంగిపొర్లుతున్న పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరిం చాలని స్థానికులు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సతీష్ గౌడ తక్షణమే స్పందించి కాలనీలోని ప్రభావిత ప్రాంతాలను స్థానికులతో కలిసి పరిశీలించారు. సమస్య తీవ్రతను అంచనా వేసిన అనంతరం వెంటనే జలమండలి మేనేజర్ అనిల్‌కుమార్ తో మాట్లాడి పరిస్థితిని వివరించారు. డ్రైనేజీ లైన్ దెబ్బతినడం వల్లే సమస్య ఏర్పడిందని, వెంటనే నాలుగు నుంచి ఐదు కొత్త పైపులను ఏర్పాటు చేస్తే ఈ లైన్‌లో ఉన్న ఇళ్లకు మురుగు నీటి సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని ఆయన జలమండలి అధికారులకు సూచించారు. దీనిపై స్పందించిన జలమండలి మేనేజర్ అనిల్ కుమార్ త్వరితగతిన పైపులు వేయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, సలావుద్దీన్, రహెన్ ఖాన్, భాగయ్య, పురుషోత్తం, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానం చూరగొనే విధంగా కౌన్సిలర్లు పని చేయాలి

## కుర్రేముల యాదగిరి గౌడ్

## కౌండిన్య పరపతి సంఘం ఆధ్వర్యంలో గౌడ కౌన్సిలర్లకు సన్మానం

**జనగామ జిల్లా ప్రతినిధి మార్చి 06(ప్రభాత ఉదయం):**

ఇటీవల జరిగిన జనగామ మున్సిపల్ ఎన్నికలలో గౌడ సామజిక వర్గం నుండి గెలిచిన నలుగురు కౌన్సిలర్లకు కౌండిన్య పరపతి సంఘం జనగామ ఆధ్వర్యంలో మూడవ వార్డులోని మాధవి నిలయంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. సన్మాన పొందిన 3వ వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి గోపి, 9వ వార్డు కౌన్సిలర్ గునిగంటి వెన్నెల రామకృష్ణ, 18వ వార్డు కౌన్సిలర్ గోపగోని సుగుణాకర్, 25వ వార్డు కౌన్సిలర్ పాముకుంట్ల ప్రసాద్ కుమార్, లు మాట్లాడుతూ పరపతి సంఘం పక్షాన మమ్మల్ని సన్మానించి ఆశీర్వదించిన గౌడ బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభాధ్యక్షులు, పరపతి సంఘం అధ్యక్షులు గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రేముల యాదగిరి గౌడ్ తొలుత స్వాగతనుపలుకుతూ జనగామ మున్సిపల్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికలలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నలుగురు కౌన్సిలర్లుగా గెలవడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. అలాగే మీ మీద ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు



గౌడ కౌన్సిలర్లకు సన్మానం

మంచి సేవలు అందించి భవిష్యత్తులో గుర్తింపు పొందాలని సూచించారు. సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో జనగామ మున్సిపాలిటీలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్లో గొంతెత్తి పనిచేయాలన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ జిల్లా "గోపా" వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కన్నా పరశురాములు గౌడ్ మాట్లాడుతూ గౌడులు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ఎదగాలని అలాగే మన తోటి ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన వర్గాలను కలుపుకొని మరింత రాజకీయంగా ఎదగడం కోసం కృషి చేయాలని, అలా చేసినప్పుడు మాత్రమే బహుజనులకు రాజ్యాధికార దిశగా అడుగులు పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జనగామ పట్టణంలో అలాగే జిల్లా వ్యాప్తంగా మన గౌడ ప్రజాప్రతినిధులు పేద పిల్లల చదువుల విషయంలో యువతకు ఉపాధి కల్పించే విషయంలో ముందు వరసన నిలబడాలని కోరారు. జనగామ జిల్లాను సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా ప్రభుత్వం ప్రకటించిన దాన్ని గెజిట్ రూపకంగా ఆమోదింప చేయడం కోసం అందరూ కృషి చేయాలని దానికి అన్ని వర్గాలను కూడగట్టుకునే ప్రయత్నంతో ముందుకు పోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కౌండిన్య పరపతి సంఘం ఉపాధ్యక్షుడు వి. విజయకుమార్, కోశాధికారి దూడల రమేష్, గోపా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు, కార్యదర్శి బైరగోని శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి దూడల రాజా సంపత్ గౌడ్, వార్డు ప్రముఖులు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి, మాచర్ల ప్రభాకర్ గౌడ్, బాల్నే విద్యాసాగర్ గౌడ్, సుదగాని సంజీవ గౌడ్, సుధగాని కృష్ణ గౌడ్, మాచర్ల నర్సింహులు గౌడ్, గోపగోని ప్రభాకర్ గౌడ్, బత్తిని నరసింహులు గౌడ్, దూసరి ఉపేందర్ గౌడ్, గూడ రాజా బోస్ గౌడ్, మచ్చ ప్రవీణ్ గౌడ్, బూడిది సుధాకర్ గౌడ్, బూడిది రవీందర్ గౌడ్, రంగు లక్ష్మణ్ గౌడ్, పాముకుంట్ల మధు గౌడ్, సుధాకర్ గౌడ్ ధూపటి సోమయ్య గౌడ్, అంబటి అంజయ్య గౌడ, బుడిగే కృష్ణమూర్తి గౌడ్, నగేష్ గౌడ్, మాధవి, అలివేలు మంగ, తదితరులు పాల్గొన్నారు.




# శ్రీసేవాలాల్ మహారాజ్ మాలధారణ స్వీకరణ

**గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి6(ప్రభాత ఉదయం)**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ , శ్రీ జగదాంబ భవాని మాతా మాల ధారణ దీక్షల్లో భాగంగా శుక్రవారం వివిధ తండాలకు చెందిన భక్తులు 21 రోజుల మాలధారణ స్వీకరించారు. శ్రీ రామారావు మహరాజ్ పీఠాదిపతి ఔరాదేవి ఆదేశాల మేరకు శ్రీ అంకప్ప పూజారీ ఆశీస్సులతో కేటిదొడ్డి మండలం ఉమిత్యాల తండా శ్రీశ్రీశ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ , శ్రీజగదాంబదేవి ఆలయంలో ఉమిత్యాల తండా అమ్రేష్ పూజారి,సేవాలాల్ సేనా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రవినాయక్ మల్లాపురం తండా మోత పూజారీ, గువ్వలదిన్నె తండా బికూ పూజారీ, నల్లగట్టు తండా మునియా పూజారీ, కొత్తపాలెం తండా రాజేష్, ఆధ్వర్యంలో తూర్పుతండా, గువ్వలదిన్నె తండా, కొత్తపాలెం తండా, నల్లగట్టు తండా, పూజారి తండా కు చెందిన భక్తులు మాలధారణ స్వీకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనా సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ రవినాయక్ పూజారీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# నూతన దంపతులు సంపత్ కుమార్ రెడ్డి, జయంతిలను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి






**కొత్తకోట, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలం రామకృష్ణపురం గ్రామానికి చెందిన బోయినపల్లి ఇందిరమ్మ , స్వర్గీయ వెంకట్ రామ్ రెడ్డి దంపతుల కుమారుడు బి. సంపత్ కుమార్ రెడ్డి, జయంతి ల వివాహ రిసెప్షన్ కొత్తకోట మండల పరిధిలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ జెడ్పి జిల్లా వైస్ చైర్మన్ గుంద్రాతి వామన్ గౌడ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బాల నారాయణ, మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ అధ్యక్షులు మూలమల్ల యుగంధర్ రెడ్డి, బి సత్య రెడ్డి, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు సర్పంచులు మండల పార్టీ నాయకులు రామకృష్ణాపురం గ్రామ, నాయకులు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



## పేదింటి పెళ్ళికి పుస్తె మెట్టెలు అందజేత

**పటాన్ చెరు, మార్చి 6 (ప్రభాత ఉదయం):**

పేదింటి వధువు పెళ్ళికి తన వంతు సాయంగా పుస్తె మెట్టెలు బహుకరించి గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాయ పల్లికి చెందిన బాసెట్టి గారి వేణు గోపాల్ కుమారుడు బాసెట్టి గారి చందు ఆదర్శంగా నిలిచారు.,కౌడిపల్లి మండలం ముట్రాజిపల్లె గ్రామానికి చెందిన మ్యాదరి బాలమణి సత్యనారాయణ దంపతుల కుమార్తె సంగీత అనే వధువు కు శుక్రవారం పుస్తె మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా వధువు తల్లిదండ్రులు చందు పెద్ద మనసు చాటుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియామకం

**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 6(ప్రభాత ఉదయం)**



జిల్లా జడ్జి రవికుమార్ నుండి నియామక పత్రం అందుకుంటున్న పటేల్ శ్రీనివాసరెడ్డి

గద్వాల కోర్టు న్యాయవాది పటేల్ శ్రీనివాస్ రెడ్డి గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టు నియామక పత్రాన్ని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కిరణ్ కుమార్ రెడ్డి, గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా జడ్జి రవికుమార్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డిని న్యాయవాదులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.




## స్వర్గీయ చంద్రశేఖర్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్ సతీమణి కవిత

**కొత్తకోట, మార్చి 6(ప్రభాత ఉదయం)**

కొత్తకోట మండలం సీనియర్ నాయకులు స్వర్గీయ పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి గొల్ల (బాబాన్న) ప్రథమ వర్ధంతి శుక్రవారం జరిగింది. పట్టణ కేంద్రంలో జరిగిన చంద్రశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సతీమణి కవిత పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడలో 85 ఎకరాలలో ఏర్పాటు చేసిన ఏకో పార్కును ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి

## నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేస్తాం.. వ్యాపారాలు అభివృద్ధి జరుగుతాయి




కొత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలోని హిమాయత్ సాగర్ జలాశయం ఒడ్డున ఏకో పార్కును ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి




ఏకో పార్కులో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




ఏకో పార్కు



ఏకో పార్కు ముఖ ద్వారం



పార్కు

**రాజేంద్రనగర్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్నారు. కొత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలో హిమాయత్ సాగర్ జలాశయం ఒడ్డున 85 ఎకరాల విశాలమైన స్థలంలో నిర్మించిన ఏకో పార్కును శుక్రవారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. చెరువుల సుందరికరణ, పార్కుల అభివృద్ధి, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు. మూసి నిర్వాసితులకు న్యాయం చేస్తామన్నారు.

**ప్రకాశ్ గౌడ్ ప్రజల మనిషి అని పొగడ్తలతో ముంచెత్తిన ముఖ్యమంత్రి :**

కొత్వాల్ గూడ రెవెన్యూ పరిధిలో హిమాయత్ సాగర్ జలాశయం ఒడ్డున 85 ఎకరాలలో నిర్మించిన ఎకో పార్కు ను శుక్రవారం సాయంత్రం 6:45 కు మ ఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాత్రి 8:15 నిమిషాల వరకు పార్కులోనే ఉన్నారు. ఈ పార్కులో ఐదు ఎకరాలలో దక్కన్ బర్డ్స్ సఫారీ ని ఏర్పాటు చేశారు. సీతాకొక చిలుకల పార్కు కూడా ఉం ది. ప్రపంచంలోని ఏడు వేల రకాల పక్షులు ఈ దక్కన్ బర్డ్స్ సఫారీ లో ఉన్నాయి.

**ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ పై ప్రశంసల జల్లు**

హిమాయత్ సాగర్ కొత్వాల్ గూడ లో 85 ఎకరాలలో నిర్మించిన ఏకో పార్కు ప్రారంభోత్సవంలో మ అఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ పై ప్రశంసల వర్షం కురిపించారు. ప్రజల మధ్య ఉండటాన్ని బట్టే ప్రకాశన్న రాజేంద్రనగర్ లో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుస్తు వచ్చారన్నారు. ఆయన దగ్గరకు ఎవరైన సులభంగా వెళతారన్నారు. మీ మధ్యనే ఆయన ఉంటాడని అన్నారు. ప్రజల పక్షాన ప్రకాశ్ గౌడ్ ఉంటారన్నారు. మంచి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశ్ గౌడ్ గ్రామాలలో ఎక్కడి వారికి అక్కడే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దానికి ముఖ్యమంత్రి ఒప్పుకున్నారు.

**ఓ అక్క అడ్డుపడుతున్నారు.. అంటు పరోక్షంగా పి. సబితా ఇంద్రారెడ్డి గురించి వాఖ్య :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రాజేంద్రనగర్ ప్రాంతం లో అనేక అభివృద్ధి పనులు చేపడుతుంటే మా అక్క అన్నింటికి అడ్డు చెబుతుందన్నారు. ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని ఆదరించారు.. మీరు ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచించారా.. అని ప్రశ్నించారు. ఎవరైన పిట్ట గూడు కట్టుకుంటే దానిని ఎగిరి దూకి పాడుచేసినట్లు ఏ పనిచేయాలన్నా. అడ్డుపడుతున్నారని వా పోయారు.

**అశోక్ యాదవ్ పేరు ప్రస్థావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి :**

ఏకో పార్కు ప్రారంభోత్సవ సమావేశంలో నార్సింగ్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్ పేరును కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్థావించారు. పార్కుల సుందరీకరణ జరిగితే రాత్రిపూట సందర్శకులు వస్తుంటారని, వారికి హోటళ్లు, రెస్టారెంట్లు కడితే వ్యాపారాలు జరుగుతాయని, మా అశోక్ యాదవ్ కూడా వ్యాపారం చేసుకోవచ్చని అన్నారు.

**మహిళలను నవ్వించిన ముఖ్యమంత్రి**

ఇంటి వద్ద ఉంటే ఈ టీవీనో మా టీవీనో చూసుకుంటు ఆనందిస్తు ఉంటాం.. ఈ రాత్రి ఇక్కడ ఉన్నామని మా అక్కలు అనుకుంటుంటారు అని మహిళలను నవ్వించారు.

ఒకప్పుడు రంగారెడ్డి జిల్లా అంటే పిల్లనిచ్చేవారు కాదు... నేడు రంగారెడ్డి జిల్లా పిల్లగానికోసం వెతుకుతున్నారు....

ఒకప్పుడు రంగారెడ్డి జిల్లా కు పిల్లనివ్వాలంటే ఆలోచించే వారని. నేడు జరుగుతున్న అభివృద్ధి, పెరిగిన భూముల ధరలు చూసి రంగారెడ్డి జిల్లా పిల్లగాడికోసం ఎదురుచూస్తున్నారన్నారు.




ప్రతిజ్ఞ చేస్తున్న జోనల్ కమిషనర్ మంద మకరందు, ఉద్యోగులు

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

## జోనల్ కమిషనర్ మంద మకరందు


**బుద్వేల్, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

మన ఇంటి తో పాటు మనం పనిచేస్తున్న కార్యాలయాన్ని, మన బస్తీ, కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకుందామని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ మంద మకరందు అన్నారు. 99 రోజుల పాటు నిర్వహించనున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో బాగంగా మొదటి రోజు శుక్రవారం బుద్వేల్ లో గల అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది తో కలసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యాలయం ముందు బాగంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. డస్ట్ బిన్ లలోనే చెత్తను వేయాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆ ప్రాంత ప్రజలు ఆరోగ్యం గా ఉంటారని గుర్తు చేశారు. స్థానిక ప్రజలు, యువజన, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పరిసరాల పరిశుభ్రత విషయంలో బాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్, రాజేంద్రనగర్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు వి సమ్మయ్య, బి సురేందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.




**బుద్వేల్ లో ఉన్న రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయానికి కొత్త బోర్డు ఏర్పాటు చేశారు. గతంలో ఈ కార్యాలయం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం గా ఉండేది. నూతన సర్కిళ్లు ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం ను కిస్మత్పూర్ కు మార్చారు. ఇక్కడ అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంతో పాటు రాజేంద్రనగర్ జోన్ కార్యాలయంగా ఏర్పాటు చేశారు. అలా ఏర్పాటు చేశాక నూతన బోర్డును పెట్టడంతో కార్యాలయానికి కళ వచ్చింది.**

**- బుద్వేల్, ప్రభాత ఉదయం**



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**కొత్తకోట, మార్చి 6 (ప్రభాత ఉదయం)**

కొత్త కోట మండల పామపురం గ్రామానికి చెందిన బుస సంధ్య రవీంద్రనాథ్ రెడ్డి దంపతుల కుమార్తె శశి ప్రియ రెడ్డి, హైదరాబాద్ కు చెందిన అక్కవరపు బాల్ రెడ్డి, సునీత రెడ్డి దంపతుల కుమారుడు సునీల్ రెడ్డి తోవివాహం రంగారెడ్డి జిల్లా నాదర్ గుల్ లోని అనంత కన్వెన్షన్ సెంటర్ లో వైభవంగా జరిగింది . ఈ వివాహ వేడుకల్లో ఆత్మకూరు మండలం రేచింతల గ్రామానికి చెందినభద్రాది కొత్తగూడెం జిల్లా డీఎఫ్ఓ పాల్వంచ కట్టా దామోదర్ రెడ్డి, వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి, యం సాయిరెడ్డి మాజీ సర్పంచ్, కొల్ల పూర్ సీనియర్ నాయకులు చిదంబర్ రెడ్డి, బిజ్జల రవీందర్ రెడ్డి, రఘు వర్ధన్ రెడ్డి, ఆర్ ఎం పి సిద్ధి రామప్ప , కొప్పునూరు యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బీఆర్ఎస్‌లో అంతర్గత కుట్రలపై విచారణ జరపాలి

### మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి



**పటాన్ చెరు, మార్చి 6 (ప్రభాత ఉదయం):**

పార్టీలో కలుపు మొక్కలను పీకేయాలి బీఆర్ఎస్ పార్టీ లో జరుగుతున్న కుట్రలపై విచారణ జరిపించాలని పులిగిల్ల ప్రకాష్ చారి డిమాండ్ చేశారు. స్వంత పార్టీ నాయకులే గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల లో 15వ వార్డు అభ్యర్థిని ఓడించారని ఆయన ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కిష్టయ్యపల్లి 15వ వార్డు గత మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో జరిగిన పరిణామాలపై గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి స్పందించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసిన పులిగిల్ల శ్రీనివాస్ ఓటమికి స్వంత పార్టీ నాయకులే కారణమయ్యారని ఆరోపించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608